# ఉపరితల జలాలతో భూగర్భ జలాల అనుసంధానం సాధ్యం కాదా..!

ప్రకృతికి సవినయ ప్రణతులు. ప్రకృతి ప్రసాధించిన సహజ వనరులతోనే ప్రాణికోటి మనుగడ సుసాధ్యం అయ్యింది. ఏమీ అడగకుండా అన్నీ అందుబాటులో ఉంచింది భూమాత. గాలి, నేల, నీరు అనే మూడు అత్యుత్తమ వనరులను దేవతలుగా పూజించే సంస్కృతి మనది. నేల తల్లి, వాయు దేవుడు, గంగామాతలను ఆరాదిస్తూ మనవ జీవితాలు సుసంపన్నం అవుతున్నాయి. నీరు ప్రాణాధారమయ్యింది. నీటి నిల్వల్లో సాగరాలు, సరస్సులు, చెరువులు, ఆనకట్టలు, భూగర్భ జలాలు, ఉపరితల జలాలు, మంచు కొండలు, గ్లేసియర్లు లాంటివి ప్రముఖంగా వస్తాయి. ఉపరితల జల నిధులు, భూగర్భ జల సంపదలతోనే సకల జీవరాశులు మనుగడను సాగిస్తున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. భూఉపరితల జలాలతో పాటు భూగర్భ జల వనరులను కాపాడుకోవడానికి వేరు వేరు మార్గాలను అనుసరించాల్సి ఉంటుంది. ఉపరితల జల నిధులు పెరిగితే భూగర్భ జలాలు సమృధిగా లభిస్తాయనే విషయం మనకు తెలుసు. ఊరి చెరువు మత్తడి దునికితే ఆ ఊరి వ్యవసాయ బావుల్లో భూగర్భ జలవనరులు పొంగి పొర్లుతూ గ్రామదేవత సస్యశ్యామలంగా హరిత తివాచీలను పరిచినట్లు ఆనందాల విందును చేస్తుంది.

తరుగుతున్న భూగర్భ జలాలు:

నానాటికీ తరిగి పోతున్న ఉపరితల జలరాశులను కళ్లారా చూస్తున్న మానవ సమాజం తగు ముందు జాగ్రత్తలను తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పారిశుధ్య వ్యవస్థలు, పరిశ్రమలు, వ్యవసాయం, పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ మార్పులకు భూగర్భ, ఉపరితల జలాలు ఆధారమని తెలుసుకోవాలి. భూగర్భ జలనిధులు తరిగిన కొలది నీటి కొరత, నీటి నాణ్యతకు తూట్లు పడడం జరుగుతున్నది. మే-2022లో నిర్వహించనున్న 'గ్రౌండ్ వాటర్, కీ టు ది సస్టేనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్' అనబడే అంతర్జాతీయ సదస్సుతో పాటు 08 డిసెంబర్ 2022న జరిగిన 'యూయన్ - వాటర్ సమ్మిట్ ఆన్ గ్రౌండ్ వాటర్'తో పాటు మార్చి 23-24లో నిర్వహించిన ''యూయన్ వాటర్ కాన్ఫరెన్స్-2023" నేపథ్యంలో భూగర్భ జల అంశానికి మరో సారి ప్రాధాన్యం సంతరించుకున్నది. ప్రపంచ దేశాల్లో భూగర్భ జలాల మీద ఇండియా అత్యధికంగా ఆధారపడి ఉన్నది. 2017లో 248.69 బిలియన్ క్యూబిక్ మీటర్స్ నీరు అందుబాటులో ఉండగా, ఇండియాలో వాడబడే భూగర్భ నీటి నిధుల్లో 89 శాతం వ్యవసాయ రంగానికి, 9 శాతం గృహ అవసరాలకు, 2 శాతం పారిశ్రామిక అవసరాలకు వాడుతున్నాం.

## భూగర్భ జలాలు తరిగితే?!

'సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్' అంచనాల ప్రకారం వార్షికంగా అందుబాటులో ఉండే భూగర్భ జలాల్లో 70 శాతం వరకు మాత్రమే వాడుకోవచ్చని నిర్ణయించారు. భారత దేశం 2004లో 58 శాతం, 2017లో 63 శాతం వరకు భూగర్భ జలాలను వినియోగించడం గమనించారు. దేశంలోని పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, చండీఘర్, హిమాచల్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలు దాదాపు 70 శాతం వరకు వాడడం జరిగింది. భారతంలోని 22 రాష్ట్రాలు/యూటీల్లోని 534 జిల్లాల్లోని 202 జిల్లాలు దాదాపు 71 నుంచి 385 శాతం వరకు వినియోగించుకోవడం మరింత భయానికి కారణమవుతున్నది. 2030 నాటికి దేశంలోని అన్ని జిల్లాలు 70 శాతం వరకు మాత్రమే వాడుకునేలా చర్యలు తీసుకోవడం ప్రారంభమైంది. భూగర్భ జలాలను అధికంగా తోడినపుడు జలంలో ప్రమాదకర ఫ్లోరైడ్, ఐరన్, లవణ ధర్మం, నైట్రేట్స్, ఆర్సెనిక్ పరిమాణాలు పెరిగి ప్రజారోగ్యం సంక్షోభంలో పడవచ్చని హెచ్చరిస్తున్నారు. 2006లోనే 109 జిల్లాల్లో నైట్రేట్ సమస్యలను ఎదుర్కోగా నేడు 335 జిల్లాల నీటి నాణ్యతలు ప్రమాదపు అంచున నిలబడడం గమనించారు.

## భూగర్భ జలాల అభివృద్ధికి చర్యలు:

ప్రస్తుత 'సెంట్రల్ వాటర్ కమిషన్'తో పాటు 'సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు'లను ఏకం చేస్తూ భూగర్భ, ఉపరితల జలాల నియంత్రణకు నడుం బిగించాలని 2016లోనే 'మిహిర్ షా కమిటీ' సిఫార్సు చేయడం కూడా గుర్తు చేసుకోవాలి.

స్థానిక వనరులను దృష్టిలో ఉంచుకొని వర్ష నీరు, ఉపరితల జలం, నేలలో నీరు (సాయిల్ వాటర్), భూగర్భ జల లభ్యతలను పరిగణనలోకి తీసుకొని అవసర ప్రణాళికలు రూపొందించాల్సి ఉంటుంది. భూగర్భ జలాలతో ఉపరితల జలాలను అనుసంధానం చేయడానికి ప్రాంతాల వారీగా చొరవ తీసుకోవాలి. ఉపరితల,భూగర్భ జలాల లభ్యతల ఆధారంగానే వ్యవసాయ పంటలను, పంటల సాంద్రతలను నిర్ణయించుకోవాలి. నేడు పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత కరెంట్ అందుబాటులో ఉంచడంతో రైతులు విచక్షణారహితంగా వేయి మీటర్ల లోతు వరకు బోర్లను వేసి భూగర్భ జలాలను పాతాళంలోంచి పైకి లాగడంతో భవిష్యత్తు తరాలు ప్రమాదంలో పడనున్నాయని గమనించాలి. భూగర్భ జలాలతో నీటి ఎద్దడి, శుష్క భూములు, పాక్షిక శుష్క ప్రాంతాల అవసరాలు తీరడానికి ప్రభుత్వ చట్టాలకు మరింత పదును పెట్టాల్సిన అగత్యం ఏర్పడుతున్నది.

భూగర్భ జలాల లభ్యతతో సామాజిక-పర్యావరణ సవాళు ముడిపడి ఉన్నాయి. ప్రభుత్వాలు సాంకేతిక, ఆర్థిక, న్యాయపరమైన, పాలనపరమైన మధ్యవర్తిత్వాలు సకాలంలో జరిగితే రాబోయే తరాలకు నీటి లభ్యత సమస్యలు ఉండవని గమనించాలి. జలంతో జీవనం, జీవనంతోనే ఆరోగ్యం సిద్ధిస్తాయని ఆశిద్దాం. భూగర్భ, ఉపరితల జల వనరులను అమూల్య జాతి సంపదగా గుర్తించి కాపాడుకోవాలి.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## - రోగులకు పాలు, పండ్లు పంపిణీ కార్యక్రమం




ఖమ్మం, ఏప్రిల్ 14:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలో ప్రభుత్వ ప్రధాన వైద్యశాలల్లో భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వజయంతివేడుకలనుశుక్రవారం ఖమ్మం జిల్లాఅధ్యక్ష, ప్రధానకార్యదర్శి ప్రకాష్ కుమార్ సంగెల, బివాల్ విజయపాల్, సూచనమేరకు అఖిల భారతీయ వాల్మీకి మహాసభ ఖమ్మం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రోగులకు పాలు, పండ్లు పంచడం జరిగింది. ఈకార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు జయప్రకాష్, హీరాలాల్, కార్యదర్శులు అనిల్ కుమార్, సునీల్, సునీల్ గీచ్చాండ్, శివకుమార్, ట్రెజర్ ఎస్. వి, ఆర్. వి తదితరులుపాల్గొన్నారు.

# ప్రభుత్వ విజయాలపై ధరోహర్ భారత్ కీ- పునరుత్థాన్‌కి కహానీ డాక్యుమెంటరీని ప్రసారం చేయనున్న దూరదర్శన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:భారతదేశ వర్తమాన శక్తి సుసంపన్నమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, జాతీయ నైతిక జ్ఞానంలో పాతుకుని ఉంది. ఈ పురోగమన విక్షేప కాల బిందువులో దూరదర్శన్ ధరోహర్ భారత్ కి - పునరుత్థాన్ కి కహానీ (భారత వారసత్వ సంపద- దాని పునరుజ్జీవన గాథ) అన్న రెండు భాగాల కథా చిత్రాన్ని ప్రసారం చేస్తోంది. దీని తొలి ఎపిసోడ్‌ను 14 ఏప్రిల్ 2023న సాయంత్రం 8.00 గంటలకు, రెండవ ఎపిసోడ్‌ను 15 ఏప్రిల్ 2023 సాయంత్రం 8.00 గంటలకు దూరదర్శన్ నేషనల్ ఛానెల్‌లో ప్రసారం కానున్నాయి. ఈ డాక్యుమెంటరీకి ప్రముఖ డిజిటల్ మీడియా సమర్పకురాలు కామియా జానీ యాంకరింగ్ చేయనున్నారు.

ఈ కథాచిత్రం కోసం ప్రత్యేకంగా ముచ్చటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మన సైనికులు తమ యావజ్జీవితాన్ని అంకితం చేయడమే కాక మన మాతృభూమిలో అణువణువును పరిరక్షించేందుకు తమ యావత్ జీవితాన్ని త్యాగం చేశారు. వారి త్యాగాలను మాటలలో కొలవలేం; భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని ఇచ్చేందుకు ఆ వైభవాన్ని, ప్రాముఖ్యతను సజీవంగా చూపవలసిందేనని అన్నారు.

ఈ దార్శనికతకు అనుగుణంగా, భారతదేశ సాంస్కృతిక ఐక్యతా స్ఫూర్తి, ఆత్మగౌరవ పునరుజ్జీవనంలో గత కొన్ని ఏళ్ళలో భారతదేశం సాధించిన పురోగతిని ఈ డాక్యుమెంటరీ ప్రదర్శించనుంది. జలియన్‌వాలా బాగ్ వంటి దేశభక్తిని చాటే ప్రదేశాల పవిత్రతను కాపాడటం, రామ జన్మభూమి, కాశీ విశ్వనాథ్ ధామ్, సోమ్‌నాథ్ ధామ్, కేదార్‌నాథ్ థామ్ వంటి మన నాగరికతా కేంద్రాల వైభవాన్ని పునఃచైతన్యపరచడం, అలాగే కర్తార్‌పూర్ సాహెబ్ వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలకు తగిన గౌరవాన్ని ఇవ్వడం, సెల్యులార్ జైలు వంటి స్ఫూర్తిదాయక ప్రాంతాలలో మన స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను గుర్తు చేసుకొని, గౌరవించడం, ఇండియా గేట్ తోరణం కింద నేతాజీ విగ్రహంతో నేతాజీ బోస్ చేసిన సేవలను ప్రముఖంగా గుర్తించడం, గత, వర్తమాన దేశభక్తుల ఐతిహాసిక సేవలను వార్ మెమోరియల్ ద్వారా గౌరవించడం వంటివి ఈ డాక్యుమెంటరీలో సమర్పిస్తున్న కొన్ని ఇతివృత్తాలు.

పురాతన్, మహా పరంపరావోంకె ప్రతి ఆకర్షణ్ ( పురాతన, మన గొప్ప పరంపరల పట్ల ఆకర్షణ) లేదా మన ప్రాచీన, ఉదాత్తమైన, అసమాన వారసత్వం పట్ల ఆసక్తి అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన స్పష్టమైన పిలువు అన్నది సమాజంలోని అన్ని వర్గాల చారిత్రిక భాగస్వామ్యంతో ఒక జాతీయ దృగ్విషయమైంది. ఈ డాక్యుమెంటరీ అన్న ఈ మూల భావన ప్రతిఫలనం. ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా మన సమిష్టి ఆత్మగౌరవం మనను పునరుజ్జీవింపచేస్తున్నప్పటికీ, మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను పూర్తిగా అవగాహన చేసుకుని, వారి వారసత్వాన్ని స్మరించుకోవడం నేటి యువతకు అత్యవసరం.

వాటితో సమానంగా, సబర్మతీ ఆశ్రమం వంటి పునరుద్ధరించి, సుందరీకరించిన ఆధ్యాత్మిక కేంద్రాల పవిత్రత, ఐక్యతా స్థూపం, పంచతీర్థ వంటి విగ్రహాలు, కొత్త స్మారక చిహ్నాలు నిర్మాణం వెనుక ఉన్న కారణాలను ఈ డాక్యుమెంటరీ ద్వారా పూర్తిగా అర్థం చేసుకోవచ్చు.

ఈ రెండు భాగాల డాక్యుమెంటీ సారంశం ఏమిటంటే, భారతదేశపు విస్తారమైన, శక్తివంతమైన, అందరినీ కలుపుకుపోయే సంస్కృతిని దృశ్యమానం చేసి ఆకట్టుకునేలా ప్రదర్శించడం ద్వారా మన సుసంపన్నమైన, వైవిధ్యభరితమైన వారసత్వాన్ని ఉత్సవం చేసుకోవడం.

ధరోహర్ భారత్ కీ (భారత వారసత్వ సంపద- దాని పునరుజ్జీవన గాథ) అన్నది ప్రతి చోటా ఉన్న భారతీయుల మనసులతో పాటుగా ప్రతి భారతీయు హృదయానికీ ఆనందాన్ని, ఆత్మగౌరవాన్ని చేకూరుస్తుంది. మన మూలాలకు చేసే (ఎ య ా ణ ఎ) అనుభవాన్నిఅనుభూతించడం ద్వారా మాత్రమే మన ఉజ్జ్వలమైన భవిష్యత్‌కు మార్గాన్ని అనుసరించగలం.

# రాష్ట్ర పండుగగా.. గంగమ్మ జాతర

అమరావతి, ఏప్రిల్ 14:గంగమ్మ జాతరను రాష్ట్ర పండగగా ప్రకటించింది ప్రభుత్వం. జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇకపై గంగమ్మ జాతరను అధికారికంగా నిర్వహించనుంది. తిరుపతి గ్రామదేవతగా విరాజిల్లుతున్న తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి 900సంవత్సరాల చరిత్ర ఉంది.కాగా తిరుపతిలో నిర్వహించే గంగమ్మ జాతర సుప్రసిద్ధమైంది. ఈ గంగమ్మ తిరుమల శ్రీవారికి స్వయానా చెల్లెలు, తిరుపతి గ్రామదేవతగా విరాజిల్లుతున్నారు. ఒకనాటి తిరుపతి, పరిసర ప్రాంతాల ప్రజల ఆచార వ్యవహారాలను, వారి జీవన విధానాలను ప్రతిబింబించే అపురూప జాతర ఇది. తిరుపతి గంగమ్మ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది జాతర.

అత్యంత వైభవంగా జరిగే ఈ వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాక.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలివస్తారు. వారం రోజుల పాటు భక్తులు విచిత్ర వేషధారణలతో కనిపిస్తారు. మగవారం ఆడవేషం వేసుకుని డ్యాన్స్ చేస్తూ, అమ్మవారిని దర్శించుకుంటారు. ఆలయం నిర్మించిన తర్వాత 12 ఏళ్లకు ఒకసారి కుంభాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కుంభాభిషేకం జరిగి 12 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మరోవైపు మే 1వ తేదీ నుంచి 5 వరకు మహా కుంభాభిషేకం నిర్వహించాలని కంచి పీఠాధిపతులు తీర్మానించారు. తర్వాత మే 9న పుట్టింటి సారె, చాటింపుతో జాతర ప్రారంభమై.. 17న ముగియనుంది.

# ఫ్రాన్స్ మంత్రి శ్రీ ఒలివర్ బెచ్ట్‌తో సమావేశమైన కేంద్ర మంత్రి శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:కేంద్ర వాణిజ్య ఉ పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ఉ ప్రజా పంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ తన పర్యటనలో భాగంగా నిన్న గత రాత్రి ఫ్రాన్స్ విదేశీ వాణిజ్యం, పెట్టుబడులను ఆకర్షించడం, విదేశాలలోని ఫ్రెంచ్ జాతీయుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఒలివియర్ బెచ్ట్‌ను కలిశారు. ఈ ఇరువురి సమావేశంలో భాగంగా వారివారి దేశాలలోని ఆర్థిక స్థితిని మంత్రులు చర్చించారు; ఇతర ఈయు దేశాల సగటులో సగం అయిన యూరో జోన్‌లో ఫ్రాన్స్ అత్యల్ప ద్రవ్యోల్బణం 5.2 శాతాన్ని కలిగి ఉందని బెచ్ట్ ప్రధానం వెల్లడించారు. ఇక్కడ నిరుద్యోగం 7 శాతంగా ఉందని తెలిపారు. 2022లో జీడీపీ వృద్ధి 2.6 శాతం వద్ద నిలిచిందని తెలిపారు; ఈ ఏడాది 0.6-1% వృద్ధిని అంచనా వేస్తున్నట్టుగా వివరించారు. ఈ సందర్భంగా శ్రీ గోయల్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉందని పేర్కొన్నారు. భారతదేశం రెండంకెల ద్రవ్యోల్బణానికి అలవాటుపడి తాజాగా ఇప్పుడు మనం 6 - 6.5% వద్ద నిలిచిందని తెలిపారు. ఈ ఏడాది వృద్ధి జీడీపీలో 6.8 శాతంగానూ, నామమాత్రపు రేట్ల వద్ద 13 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆయన వివరించారు. దేశపు వాణిజ్యం పెరుగుతోందని, ఇంకా చాలా చేయవచ్చని ఆయన తెలిపారు. రాఫెల్ కొనుగోలు మరియు ఇటీవలి ఎయిర్‌బస్ ఆర్డర్‌తో ఇరువురి భాగస్వామ్యానికి మరింత విలువ జోడించబడిందన్నారు. 2021-22లో ద్వైపాక్షిక వాణిజ్యం 15.1 బిలియన్లన అమెరికన్ డాలర్లుగా నిలిచిందని అన్నారు, గత దశాబ్దంలో రెండింతలు పెరిగిందని మిస్టర్ బెచ్ట్ పేర్కొన్నారు; భారతదేశంలో అగ్ర విదేశీ పెట్టుబడిదారుగా ఫ్రాన్స్ ఉందని.. ఇక్కడి నుంచి 10 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు నమోదయ్యాయని అన్నారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఫ్రెంచ్ కంపెనీల నుంచి సంకల్పం ఉందని ఆయన తెలిపారు. భారతీయ కంపెనీలు ఫ్రాన్స్‌లో పెట్టుబడులను పెంచుతున్నాయని, ప్రస్తుతం దాదాపు 300 మిలియన్ యూరోల పెట్టుబడులు ఉన్నాయని ఆయన పంచుకున్నారు. భాషా అవరోధాలను అధిగమించడం ద్వారా వాణిజ్యాన్ని మరింత విస్తరించవచ్చని శ్రీ గోయల్ ప్రధానంగా తెలిపారు. మార్కెట్ యాక్సెస్‌కు సంబంధించిన సమస్యలు చర్చించబడిన భారత్ ? ఈయు ఎఫ్టీఏ చర్చలకు సంబంధించిన ప్రాధాన్యతా రంగాలపై మంత్రులు చర్చించారు. వచ్చే 10 ఏళ్లలో 2000 కమర్షియల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను కొనుగోలు చేయాలని భారతదేశం చూస్తోందని, దేశీయ మరియు అంతర్జాతీయ డిమాండ్‌ను తీర్చడానికి భారతదేశంలో వాణిజ్య విమానాలను తయారు చేయడానికి భారీ అవకాశం ఉందని శ్రీ గోయల్ హైలైట్ చేశారు. ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పర ఆసక్తి ఉన్న అంశాలపై మంత్రులు చర్చించారు. బెచ్ట్ భారతదేశంలో ఫ్రెంచ్ కంపెనీల ప్రత్యక్ష పెట్టుబడులపై మరింత దృష్టి పెడుతూ మాట్లాడారు. మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక శక్తి, చలనశీలతలో పరస్పర అవకాశాలు ఉన్నాయని పంచుకున్నారు. కొచ్చి, నాగ్‌పూర్ మరియు అహ్మదాబాద్‌లలో పబ్లిక్ ప్రాజెక్ట్‌లకు ఫ్రాన్స్ మద్దతు ఇచ్చిందని ఆయన తెలిపారు. ఆగస్టు, 2023లో జరిగిన జీ20 వాణిజ్య మంత్రుల సమావేశానికి ఫ్రెంచ్ సంఘంతో పాటు మిస్టర్ బెచ్‌ను శ్రీ గోయల్ భారతదేశానికి ఆహ్వానించారు.

# "తేనె / తేనెటీగల పెంపకం రంగంలో సాంకేతిక జోక్యం, ఆవిష్కరణలు"పై కన్సల్టేటివ్ వర్క్‌షాప్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ జాతీయ తేనెటీగల పెంపకం ఉ హనీ మిషన్ (ఎన్‌బిహెచ్‌ఎం) కింద "తేనె / తేనెటీగల పెంపకం రంగంలో సాంకేతిక జోక్యం, ఆవిష్కరణలు" పై సంప్రదింపుల వర్క్‌షాప్‌ను నిన్న న్యూఢిల్లీలో నిర్వహించింది. దాదాపు 600 తేనెటీగల పెంపకందారులు హనీ స్టార్టప్‌లు/ ఎఫ్పిఓలు, తేనెటీగల పెంపకంలో వాటాదారులు, వివిధ మంత్రిత్వ శాఖలు/ ప్రభుత్వ సంస్థలు/ సంస్థలు, రాష్ట్ర ఉద్యానవన శాఖలు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు (ఎస్ఏయులు)/ కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు (సిఏయులు) మొదలైన అధికారులు కొందరు భౌతికంగా, కొందరు వర్చ్యువల్ గా పాల్గొన్నారు. .

వర్క్‌షాప్ ప్రారంభ వ్యాఖ్యలలో, హార్టికల్చర్ కమిషనర్ డా. ప్రభాత్ కుమార్ దేశంలో తేనెటీగల పెంపకం స్థితిగతుల గురించి వివరించారు. తేనెటీగల పెంపకంలో సాంకేతిక జోక్యాల ప్రాముఖ్యతను ఆయన ఎత్తిచూపారు. జాతీయ తేనెటీగల పెంపకం, హనీ మిషన్ (ఎన్‌బిహెచ్‌ఎం) పాత్ర, తేనెటీగల పెంపకం రంగాన్ని బలోపేతం చేయడంలో దాని సహకారం, ఎన్బిహెచ్‌ఎం ద్వారా హనీ ఎఫ్పిఓలు, అగ్రి స్టార్టప్‌ల ప్రోత్సాహాన్ని అందించడం గురించి ఆయన వివరించారు. తేనె సేకరణ, నిల్వ, ప్రాసెసింగ్, టెస్టింగ్, బ్రాండింగ్ కేంద్రాల కోసం మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఎన్బిహెచ్‌ఎం పథకం ఉద్దేశించబడింది, ఇది అంతిమంగా దేశంలో తేనె ఎగుమతి సామర్థ్యాన్ని పెంచుతుంది. తేనె రంగంలో కల్తీని, దుర్వినియోగాలను అరికట్టడానికి జిఐ ట్యాగింగ్ గొప్ప ఆయుధంగా మారుతుందని కూడా వివరించారు. తేనెటీగల పెంపకందారులు/ వాటాదారులను వారి ఉత్పత్తులకు జిఐ ట్యాగింగ్, జియో రెఫరెన్సింగ్ పొందేలా ప్రోత్సహించారు.

తేనెటీగల పెంపకందారులు/ ఇతర వాటాదారులను ఎన్‌బిహెచ్‌ఎం కింద అందుబాటులో ఉన్న సౌకర్యాలను పొందాలని, తేనె, ఇతర తేనెటీగల ఉత్పత్తుల ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడానికి శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకాన్ని అనుసరించాలని ఆయన ఆహ్వానించారు. ఎన్‌బిహెచ్‌ఎం పథకం కింద దేశవ్యాప్తంగా తేనెటీగల పెంపకందారులకు పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

నేషనల్ బీ బోర్డ్ (ఎన్బిబి) అడిషనల్ కమిషనర్ హార్టికల్చర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ కె పాట్లే ఎన్‌బిహెచ్‌ఎం విజయాలు, జిఐ ట్యాగింగ్/ దేశంలో తేనె జియో రిఫరెన్సింగ్, ఎన్‌బిహెచ్‌ఎం కింద సహాయం పొందిన లబ్ధిదారుల విజయ గాథలు, అవకాశాలపై క్లుప్త ప్రదర్శనను అందించారు. తేనెటీగల పెంపకందారులు, వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారిని ఉద్దేశించి, తేనెటీగల పెంపకంలో సాంకేతిక జోక్యం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. తేనెటీగల పెంపకంలో తేనె స్టార్టప్‌లు మరియు ఎఫ్‌పిఓలకు మద్దతు ఇవ్వడంతో సహా దేశంలోని తేనెటీగల పెంపకం పరిశ్రమ సామర్థ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. తేనెటీగల పెంపకందారులు/ఇతర వాటాదారుల నవోదు ద్వారా తేనెటీగల పెంపకంపై డేటాను సంగ్రహించడానికి ఎన్‌బిహెచ్‌ఎం ఆధ్వర్యంలో మధుక్రాంతి పోర్టల్ దేశంలో తేనె నాణ్యతను నిర్ధారించడానికి 31 మినీ టెస్టింగ్ ల్యాబ్‌లు, 4 ప్రాంతీయ ల్యాబ్‌లు మంజూరు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

తేనెటీగల పెంపకం/తేనె ఉత్పత్తిలో వారి ప్రమేయం కోసం ఎన్‌బిహెచ్‌ఎం వ్యవసాయ వ్యవస్థాపకులు/ స్టార్టప్‌లకు కూడా మద్దతు ఇస్తోందని ఆయన తెలియజేశారు. కృషిని ఆత్మనిర్భర్ కృషిగా మార్చడానికి ఎఫ్‌పిఓల ప్రోత్సాహం, ఏర్పాటు మొదటి అడుగు అని, దీని కోసం ఎన్‌బిహెచ్‌ఎం పథకం అమలు తేనెటీగల పెంపకం రంగంలో సంస్థాగత ఫ్రేమ్‌వర్క్‌ను బలోపేతం చేయడం ద్వారా విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందని అన్నారు. హనీ ఎఫ్‌పిఓల ఏర్పాటు, ప్రమోషన్ కోసం ఆయన హామీ ఇచ్చారు. హనీ స్టార్టప్‌లు. తమ ఉత్పత్తులకు జిఐ ట్యాగింగ్‌ను పొందేందుకు ముందుకు రావాలని తేనెటీగల పెంపకం వాటాదారులందరినీ ఆయన ఆహ్వానించారు.

రాజస్థాన్, జైపూర్, జాబ్నర్, ఎస్ కె ఎన్ అగ్రికల్చర్ యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ బాల్‌రాజ్ సింగ్ కూడా వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారితో సంభాషించారు. తేనెటీగల పెంపకం రంగాన్ని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల పాత్ర మద్దతు గురించి వివరించారు. తేనెటీగల పెంపకం రంగాన్ని బలోపేతం చేయడానికి శిక్షణలు, నైపుణ్యాభివృద్ధి, తేనెటీగల పెంపకాన్ని తప్పనిసరిగా ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులోని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ వి. గీతాలక్ష్మి కూడా విశ్వవిద్యాలయం భాగస్వామ్యాన్ని ప్రస్తావించారు.మేనేజ్ డైరెక్టర్ జనరల్ శ్రీ పి. చంద్ర శేఖర వ్యవ్యసాయ రంగంలో సామర్థ్యాన్ని గురించి వివరించారు. తేనెటీగల పెంపకం రంగంలో స్టార్టప్‌లు, వ్యవసాయం, అనుబంధ రంగాలలో విజయవంతమైన వెంచర్‌లను రూపొందించడానికి మేనేజ్ సింగిల్ -స్టాప్ పరిష్కారం అని పేర్కొన్నారు. తేనెటీగల పెంపకంపై పుస్తకాలు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. పథకం మరింత విస్తృతం కావడానికి అది తప్పనిసరిగా వివిధ ప్రాంతీయ భాషలలో అందుబాటులో ఉండాలి. తేనెటీగల పెంపకం రంగంలో స్టార్టప్‌లు వ్యవస్థాపకులకు మరింత కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్, సెటప్ ఎకోసిస్టమ్‌ని అభివృద్ధి చేయాలి సూచించారు.

ఉత్తరప్రదేశ్‌లోని హరిద్వార్‌లోని ఓస్లీ అండ్ ష్యూర్లీ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కంపెనీకి చెందిన శ్రీ నిర్మల్ వర్ష్ణి కూడా తేనెటీగల పెంపకంలో వారి అనుభవాలను పంచుకున్నారు. తేనెటీగల పెంపకందారులు/చిన్న వ్యాపారవేత్తలు తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు, సహాయం పొందేందుకు ముందుకు రావడానికి మార్గదర్శకత్వం వహించారు. శ్రీ నూర్ మహ్మద్ భట్, వ్యాలీ అపియరీస్ ఉ ఫుడ్ ప్రొడక్ట్స్, పుల్వామా, జమ్మూ కాశ్మీర్ తేనెటీగల పెంపకందారులకు మద్దతు అందించాలని, తేనెలో కల్తీని నిరోధించాలని సూచించారు.

న్యూ ఢిల్లీలోని కేజ్రీవాల్ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన శ్రీ అమిత్ ధనుకా తేనె ధర స్థిరత్వానికి సంబంధించి సూచనలు చేసారు.

శ్రీ జయకుమార్, డైరెక్టర్ మార్తాండమ్ హనీ ఎఫ్‌పిఓ, కన్నియాకుమారి, తమిళనాడు, తేనెను జిఐ ట్యాగింగ్ చేయడం వల్ల జిఐ ట్యాగ్ ఉత్పత్తిదారులు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లలో డిమాండ్‌ను పెంచడం ద్వారా ఆర్థిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడుతుందని చెప్పారు. తేనెటీగల పెంపకంలో భాగస్వాములందరూ తమ ఉత్పత్తులకు జిఐ ట్యాగింగ్ కోసం ముందుకు రావాలని ఆయన ప్రోత్సహించారు.

నిమిత్ సింగ్ మధుమక్కి వాలా, బారాబ్యాంక్, యూపీ వారి హనీ స్టార్టప్‌ల గురించి పరిచయం చేసారు. మరియు తేనెటీగల పెంపకందారులు/ ఇతర వాటాదారులను హనీ-స్టార్టప్‌లు చేయడం ద్వారా, ప్రభుత్వ పథకాల క్రింద సహాయం పొందడం ద్వారా వారి వృత్తిని విస్తరించుకునేలా ప్రోత్సహించారు.

హర్యానా డైరెక్టర్ జనరల్ (హార్టికల్చర్) డాక్టర్ అర్జున్ సింగ్ సైనీ తేనెటీగల పెంపకం రంగం నాణ్యమైన తేనెను ఉత్పత్తి చేయడానికి సమగ్ర మార్గాన్ని సూచించారు. ప్రాంతంలో మైనపు-షీట్ తయారీ, నాణ్యమైన తేనె ఉత్పత్తిని జాతీయ సదుపాయంని ఆమోదించినందున ఇది ఒక సంవత్సరంలో పని చేస్తుందని చెబుతూ , ఎగుమతులు, తేనెటీగల పెంపకందారుల మధ్య నమ్మకానికి సంబంధించిన సమస్యలను కూడా ప్రధానంగా ప్రస్తావించారు .

భారతీయ హనీ అలయన్స్ (ఐహెచ్ఏ) సెక్రటరీ జనరల్ శ్రీ దీపక్ జాలీ తేనెటీగల పెంపకందారులకు, వినియోగదారులకు, తేనె రంగంలో విలువ గొలుసును అభివృద్ధి చేయడానికి గరిష్ఠ ప్రయోజనాలను నిర్ధారించడానికి తమ సంస్థ ఒక ఏకీకృత వేదికను అందజేస్తుందని తెలియజేశారు.

జైపూర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ (ఎన్ఐఏఎం) డైరెక్టర్ శ్రీ రమేష్ మిట్టల్, తేనె రంగంలో స్టార్టప్‌ల అనుభవాన్ని పంచుకున్నారు. తేనె రంగాన్ని ప్రోత్సహించడానికి తగు చర్యలను సూచించారు. హనీ సెక్టార్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్డిడిబి ద్వారా తేనె పరీక్ష ల్యాబ్ ఏర్పాటు గురించి ఆ సంస్థ డాక్టర్ రాజీవ్ చావాలా తెలియజేశారు. తేనె పరీక్ష సమస్యలను పరిష్కరించడానికి వివిధ మార్గాలను ఆయన సూచించారు. అపేడా డీజీఎం డాక్టర్ ఉమేష్ తేనె ఎగుమతిలో తమ సంస్థ పాత్ర, దాని ప్రమోషన్ కోసం భవిష్యత్తు వ్యూహాల గురించి క్లుప్తంగా వివరించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లతో సహా వివిధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మానవ జీవితంపై దాని ప్రభావాన్ని హైలైట్ చేయడం ద్వారా ఆహార ఎగుమతి వాటాదారులలో అవగాహన కల్పించాలని అపేడా యోచిస్తోంది.

డిఏ-ఎఫ్డబ్ల్యూ అదనపు కార్యదర్శి డాక్టర్ అభిలాక్ష్ లిఖి మాట్లాడుతూ అగ్రిస్టార్ట్-అప్‌లు, ఎఫ్పిఓల పెంపకంపై దృష్టి సారించాలని అన్నారు. తేనెటీగల పెంపకాన్ని ఆకర్షణీయమైన వృత్తిగా ఎంచుకోవడానికి వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఎన్‌బిహెచ్‌ఎం అమలు వల్ల శాస్త్రీయమైన తేనెటీగల పెంపకంలో నైపుణ్యం పెరుగుతుందని, తేనెను ప్రాసెస్ చేయడానికి అత్యాధునిక మౌలిక సదుపాయాలను, తేనెటీగ మైనపు, పుప్పొడి, రాయల్ జెల్లీ, తేనెటీగ విషం వంటి అనుబంధ ఉత్పత్తులను ప్రాసెస్ చేయడానికి అత్యాధునిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, నాణ్యత నియంత్రణ ప్రయోగశాలల ద్వారా మెరుగుపరచడం, మెరుగైన సరఫరాను సృష్టిస్తుందని ఆయన అన్నారు..

# ప్రజాస్వామ్య, సాంఘీక వ్యవస్థలకు దిక్సూచి అంబేద్కర్.. జగన్

అమరావతి, ఏప్రిల్ 14:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులర్పిస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. బహుముఖ ప్రజ్ఞాశాలి. న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక, తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి. వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత. భేదభావాలు మరిచేలా మానవత్వం పరిఢవిల్లేలా ఆయన చేసిన కృషి మరువలేం. ఆ మహనీయుడి బాటలో నడుస్తూ పేదరిక నిర్మూలనలో, సామాజిక న్యాయ సాధికారతలో చారిత్రక అడుగులు ముందుకేశాం. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు" అంటూ సీఎం వైయస్ జగన్ ట్వీట్ చేశారు.

